తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
2 మార్చి 2024
పేజీలు : 08




Follow :

# పోలీస్ స్టేషన్‌లో... సివిల్ పంచాయితీలు

## న్యాయం కోసం వచ్చిన బాధితులకు పోలీస్ స్టేషన్‌లోనే చుక్కలు

- బాధితులపై చేయి చేసుకున్న నిందితుడు
- ఐనా సీఐ పట్టించుకోని వైనం
- కాసుల కోసం కేసులను పక్కదారి పట్టించి సెటిల్‌మెంట్‌లు



*సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఓ ఉన్నతాధికారి దౌర్జన్యం. తన ఎదురుగా అన్యాయం జరిగినా పట్టించుకోని వైనం. రౌడీయిజం చేసిన రౌడీకే వత్తాసు పలుకుతున్న దుస్థితి.*



**హైదరాబాద్ సిటీ, మార్చి 1(జనంసాక్షి):**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఓ ఉన్నతాధికారి ఇష్టారాజ్యం నడుస్తున్నది. కష్టం వచ్చిందని పోతే ఫిర్యాదు తీసుకోకపోగా రోజంతా తింపించడమే కాక బాధితులపై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తులకు సపోర్ట్ చేస్తున్న దుస్థితి కానవస్తుంది.సదరు బాధితుడు పొద్దంతా ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఎవరైతే దౌర్జన్యం చేసాడో అదే వ్యక్తి వచ్చి పోలీస్ స్టేషన్ ఆవరణలో కొట్టినప్పటికీ,అది సిసి టీవీ కెమెరాలో రికార్డు అయి ఉన్నప్పటికీ కూడా సదరు అధికారి పట్టించుకోవడం లేదని బాధితులు అంటున్నారు. ఈ అధికారి మీద గతంలో ఎన్నో కంప్లైంట్‌లు ఉన్నా కూడా ఉన్నతాధికారుల తోడ్పాటు ఉండటంతో ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది.
బాధితుడి వివరాల ప్రకారం... అల్వాల్ సాయి సాగర్ ఎంక్లేవ్‌కి చెందిన కిష్టం రాము కుత్బుల్లాపూర్ కు చెందిన జి దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి దగ్గర 2018లో రూ.8 లక్షలు అప్పుగా తీసుకుని దానికి గాను బాండ్ పేపర్స్, ప్రామిసరి నోట్స్, చెక్స్ కూడా ఇచ్చానన్నారు.2022 వ సంవత్సరం వరకు రూ.21,59,000 చెల్లించి షూరిటీ గా పెట్టినవి తిరిగి అడిగితే అవి ఇవ్వకుండా దుర్గా ప్రసాద్ పోస్ట్‌పోన్ చేస్తూ వచ్చాడని తెలిపారు.తన అన్నయ్య పెరాలసిస్ పేషంట్ కాగా బెడ్ మీదనే ఉండటం వలన షూరిటీ పేపర్స్ గురించి పట్టించుకోలేదన్నారు.తాను ఇంటివద్ద లేని సమయంలో 27న దుర్గాప్రసాద్ మరో అయిదు మందితో వచ్చి తనకు ఇంకా డబ్బులు రావాలని తన ఇంటి ఆడవారిని అసభ్య పదజాలంతో దూషిస్తూ,నీ భర్తను చంపుతానని భయపెట్టడంతో తన భార్య ➤ మిగతా 7లో..



## ప్రతి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి..

- షాద్‌నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్..
- ప్రతి ఇంటికి ఓ సంక్షేమ పథకం
- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇది సాధ్యం..

➤ మిగతా 7లో..

## ప్రతి పేదవాడిని ఓ ఇంటి వాడిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

- నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు
- ప్రభుత్వపరంగా ఇండ్ల నిర్మాణానికై పూర్తి స్థాయిలో సహాయ సహాకరాలు
- పైరవీలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి

➤ మెయిన్‌లో..



# నిరాడంబరం.. డిప్యూటీ మేయర్ జన్మదినం

### శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- జీహెచ్‌ఎంసీ కార్మికులు, సిబ్బంది మధ్య బర్త్ డే వేడుకలు
- శానిటేషన్ కార్మికులు దుస్తులు పంపిణీ చేసిన శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు
- పలువురు అధికారులు, నాయకులు, స్థానికుల నుంచి వెల్లువెత్తిన విషెస్



➤ మిగతా 8లో..

## ప్రాపర్టీ పరిష్కారంతో పన్ను సమస్యల పరిష్కారానికి చొరవ

**శేరిలింగంపల్లి, మార్చి 01 (జనంసాక్షి) :**
'ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం' పేరుతో శనివారం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం ద్వారా పన్ను చెల్లింపులు ఎదురయ్యే సమస్యలకు ఒక మంచి పరిష్కారం లభించిందని, లబ్ధిదారులు కూడా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడం జరిగిందని చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు చందానగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో శనివారం ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం(పిటిపి) పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ మార్చి నెలలో పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం 'ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పన్ను చెల్లింపులు ఎదురయ్యే సమస్యలు, పేరు మార్పు, దీర్ఘకాలిక



పన్ను చెల్లింపు సమస్య, తత్కాల్ పే వంటి ప్రత్యేక సదుపాయాలను కల్పించామని చాలామంది లబ్ధిదారులు చందానగర్ సర్వికల్ కార్యాలయంలో సదర్ కార్యక్రమంలో పాల్గొని ఇంటి పన్నును క్లియర్ చేసుకోవడం జరిగిందని ఉప కమిషనర్ వివరించారు.

# శక్తి అవార్డులతో మహిళా వ్యాపారులకు సత్కారం

➤ మిగతా 7లో..



# సిఎస్ఆర్ చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణి



చంపాపేట్ మార్చి 01 ( జనం సాక్షి) : ఒరాకిల్ సిఎస్ఆర్ చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా గత సంవత్సరం (ఫైనాన్షియల్ ఇయర్) 2023 - 24లో 550 మందికి, 2024- 2025 ఈ సంవత్సరంలో 440, మొత్తం టోటల్ 990 మందికి కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. ఒరాకిల్ దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) చొరవతో ఒరాకిల్ మద్దతుతో చైతన్య మహీలా మండలి (సిఎంఎం), దాని వస్త్ర తయారీ మిషన్ ద్వారా జీవితాలను మారుస్తూనే ఉంది-ఈ కార్యక్రమం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి మహిళలను శక్తివంతం చేయడానికి రూపొందించబడింది.

ఈ చొరవ నాలుగు నెలల ఇంటెన్సివ్ కుట్టు శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత వర్క్‌షాప్‌లు మరియు ఆర్థిక రుణ సంస్థలతో సంబంధాలను అందిస్తుంది. ఈ శిక్షణ కోర్సు పూర్తి ధృవీకరణ పత్రాలు మరియు కుట్టు యంత్రాల పంపిణీలో ముగుస్తుంది, మహిళలు స్థిరమైన జీవనోపాధిని నిర్మించటానికి వీలు కల్పిస్తుంది. అదనంగా, పోస్ట్-ట్రైనింగ్ ఫాలో-అప్ యొక్క ఒక సంవత్సరం దీర్ఘకాలిక ప్రభావం మరియు స్వావలంబనను నిర్ధారిస్తుంది.

మునుపటి మైలురాళ్లను నిర్మించడం, 119 మంది మహిళలు నిన్న 28 ఫిబ్రవరి 2025 న వారి కోర్సు పూర్తి ధృవపత్రాలు మరియు సరికొత్త కుట్టు యంత్రాలను అందుకున్నారు. అంతకుముందు, మెడ్చాల్, రంగా రెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాల నుండి 140 మంది మహిళలు డిసెంబర్ 5, 2024 న మద్దతు పొందారు, ఆగష్టు 3, 2024 న ఈ తాజా డిస్ట్రిబ్యూషన్ (2023 (2024) ఒరాకిల్ యొక్క CSR మద్దతు. ఈ లబ్ధిదారులలో ఎక్కువ మంది పాఠశాల మరియు కళాశాల డ్రాపౌట్లు, నిరుద్యోగ గ్రాడ్యుయే ట్లు లేదా స్వతంత్ర ఆదాయ వనరు లేని గృహిణులు. ఈ చొరవ జీవితాన్ని మార్చేది-ఇంతకుముందు ఆదాయాలు లేని చాలా మంది మహిళలు ఇప్పుడు రూ. 500 మరియు రూ. 1,000 మధ్య పొందుతారు. 2001లో ప్రారంభమైనప్పటి నుండి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో మహిళల సాధికారత, విద్య, అవగాహన కార్యక్రమాలు మరియు మానవ వ్యతిరేక అక్రమ రవాణా కార్యక్రమాలకు చైతన్య మహీలా మండలి కట్టుబడి ఉంది. ఈ సంస్థ పిల్లలు, బాలికలు మరియు మహిళలకు పునరుద్ధరణ సేవలను కూడా అందిస్తుంది. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, (సీఎంఎం) అవసరమైన సామాగ్రి మరియు భోజనాన్ని అందించే ప్రయత్నాలను విస్తరించింది, సంపూర్ణ సమాజ అభివృద్ధికి దాని అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

ఈ కార్యక్రమంలో చైతన్య మహీలా మండలి డైరెక్టర్ జయ సింగ్ థామస్ మహిళల సాధికారత యొక్క శక్తిని నొక్కి చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలోనే (2023-24. 550 మందికి) 2024-2025,440 ఈరోజు మంది మహిళలు ఉచిత కుట్టు యంత్రాలను అందుకున్నారు, స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపకతను పెంపొందించారు. ఈ సంస్థ లబ్ధిదారులకు నిరంతర సహాయాన్ని అందించడానికి కట్టుబడి ఉంది, వారికి స్థిరమైన విజయానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని మహిళా నాయకులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు, వారు పాల్గొనేవారి స్థితిస్థాపకత మరియు సంకల్పం జరుపుకున్నారు. చైతన్య మహీలా మండలి స్వయం సమృద్ధి వైపు ఈ రూపాంతర ప్రయాణంలో చేరడానికి నిరుపేద నేపథ్యాల నుండి ఎక్కువ మంది మహిళలను ఆహ్వానిస్తుంది. ఈ సంస్థ తన అచంచలమైన మద్దతు కోసం ఒరాకిల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది, ఈ మిషన్‌ను రియాలిటీ చేసింది.

# ఘనంగా పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి




**షాబాద్ 01(జనం సాక్షి):** పేద ప్రజల సంక్షేమం కోసం అనుక్షణం పరి తపించిన నాయకుడాయన. స్నేహంలోనూ, సాయంలోనూ రాజేందర్ రెడ్డి ది అరుదైన వ్యక్తిత్వం అని ప్రభుత్వ చీప్ వీపు పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ప్రజానేత పట్నం రాజేందర్రెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా షాబాద్ మండల పరిధిలోని పి ఆర్ ఆర్ స్టేడియంలో పట్నం రాజేందర్ రెడ్డి విగ్రహానికి, అలాగే స్వస్థలం గొల్లూరి గూడెం లో ఉన్న విగ్రహానికి , పలుచోట్ల ఉన్న రాజేందర్ రెడ్డి విగ్రహాలకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడు తూ... రాజేందర్ రెడ్డి పేదవాడి అభ్యున్నతి గురించి ఆలోచించే వ్యక్తి అని అన్నారు, పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి ఒక కార్మికుడిలా పనిచేసిన వ్యక్తి అని అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... షాబాద్ మండల అభివృద్ధిలో రాజేందర్ రెడ్డి ఒక మైలురాయి అని అన్నారు, షాబాద్ మండల ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే చెరగని వ్యక్తి రాజేందర్ రెడ్డి అని అన్నారు.

**నాన్న.. మీ ఆశయాలే నన్ను చేయి పట్టి నడిపిస్తున్నాయి:**

**-షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి.**

నాన్న.. మీరు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది భౌతికంగా మా మధ్య లేకపోయినా.. ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే నాయకుడు మీరు మీ పట్ల ప్రజలకు ఉన్న ప్రేమాభిమానాలు నాకు కొండంత అండగా నిలిచాయి. మీ ఆశయ లక్ష్యాలే నన్ను చేయి పట్టి నడిపిస్తున్నాయి. మీ వర్ధంతి నీ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యువతకు క్రీడల పట్ల ఉన్న ఉత్సాహంతో క్రికెట్, వాలీబాల్ లాంటి క్రీడా పోటీలను నిర్వహిస్తూ మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయి వరకు అందరికీ అవకాశాలు కల్పిస్తూ వారి విజయ ఆనందాలను చవిచూస్తున్నామని అన్నారు. గత వారం రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో క్రికెట్లో మొదటి విజేతగా నిలిచిన శంకరపల్లి మండలం జట్టుకు రెండు లక్షల నగదు బహుమతి, రాజేందర్ రెడ్డి స్మారక కప్పు. అలాగే రెండవ విజేతగా నిలిచిన చేవెళ్ల జట్టుకు లక్ష రూపాయలు నగదు బహుమతి, అలాగే రాజేందర్ రెడ్డి మెమొంటోను. అలాగే వాలీబాల్ లో మొదటి విజేతగా నిలిచిన షాబాద్ మండల కుమ్మరి గూడ జట్టుకు 30 వేల రూపాయల నగదు బహుమతి, మెమెంటోను, రెండో విజేతగా నిలిచిన షాబాద్ పి ఆర్ ఆర్ స్టేడియం జట్టుకు 15వేల రూపాయల నగదు బహుమతి, మెమెంటోను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పీటీసీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రాజేందర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా నేత పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళు లర్పిస్తున్న ప్రభుత్వ చీప్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి.

## ఓయూ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పెంచండి



**ఓయూ (జనం సాక్షి):** ఆర్థిక ఇబ్బందులు, ఇతర అనివార్య పరిస్థితుల వల్ల పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫీజు చెల్లింపు గడువును ఒక నెల పొడిగించవలసిందిగా శనివారం ఉస్మానియా యూనివ ర్సిటీ రిజస్ట్రార్ ను విద్యార్థి విజయ్ నాయక్ కోరారు. ఒక నెల పొడిగింపు, సకాలంలో ఫీజు చెల్లించలేని వారికి అవసరమైన ఉపశమనం అందిస్తుంది కాబట్టి అర్హులైన విద్యార్థులందరూ రాబోయే పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు ఎటువంటి ఆటంకం లేకుండా హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు.

### కాలనీలలో డ్రైనేజ్ సమస్యలపై

# కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పాదయాత్ర

### త్వరితగతిన పరిష్కారానికి చర్యలు



**అల్వాల్, మార్చ్ 1(జనం సాక్షి):** వెంకన్న కాలనీ, శ్రావంతి కాలనీ, గణేశ్ నగర్, ఏకలవ్య నగర్ ప్రాంతాల్లో డ్రైనేజ్ నీరు రహదారులపై ప్రవహించడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి, పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజర్ సుజయ్‌కు తక్షణమే కొలతలు తీసి అంచనాలు సిద్ధం చేసి, ఎండీ గారికి సమర్పించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా పనులను ప్రారంభించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, సభ్యులు ఎల్లారెడ్డి, రవీందర్, ప్రభాకర్, కొండల్ రెడ్డి, సుదాకర్, మల్లా రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రతినిధులుగా సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీధర్ రెడ్డి, వెంకటేష్, మదన్ ఇతర నాయకులు హాజరయ్యారు.

## అల్వాల్‌లో మహిళా కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమావేశం



**అల్వాల్, (జనంసాక్షి):** మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలిగా ఎన్నికైన సంద ర్భంగా వీనస్ మేరీ ఆధ్వర్యంలో మొదటిసారిగా మహిళా కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమావేశం అల్వాల్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు, ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ హాజరై ప్రసంగిం చారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో 9 కార్పొరేటర్లను గెలిపించే విధంగా పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే, సాధ్యమైనంత మేరకు పార్టీ సభ్యత్వాన్ని పెంచాలని కార్యకర్తలను ఉద్బోధించారు. ప్రజల కోసం అంకితభావంతో పని చేసే వారికే నాయకత్వం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 135 డివిజన్ అధ్యక్షురాలు పద్మ, భబిత, విమలదేవి, శశికళ, గాయత్రి, నిర్మల, విజయ, కవిత, రమాదేవి, సుజాత, లక్ష్మి, సుకన్య పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి




**కుత్బుల్లాపూర్ మార్చి 1 (జనం సాక్షి) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించు కుని నియోజకవర్గంలోని అన్ని ప్రార్థన మందిరాల వద్ద సౌకర్యాలను కల్పించాలని ఎమ్మెల్యే వివేకానంద అధికారులకు సూచించారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మసీదులు, ఈద్గాల వద్ద మౌలిక వసతుల కల్పనపై వివిధ విభాగాల ఉన్నతాధికారులు, మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకతీతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మసీదులు, ఈద్గా ల వద్ద పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా తదితర వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద పెండింగ్లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జంట సర్కిల్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, ఈఈ క్రిష్టప్ప, లక్ష్మి గణేష్, విభాగాల అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షులుగా "డాక్టర్ కే అశోక్ కుమార్"

- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం
- వైద్యుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తా..
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు కె అశోక్ కుమార్





**బోడుప్పల్ -జనంసాక్షి :** వైద్యో నారాయణ హరి అని పెద్దలు చెప్పినట్లు ఎంతోమంది పేద మధ్య తరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ..అశేష ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ జనరల్ కేర్,క్రిటికల్ కేర్ వైద్యులు, అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె అశోక్‌కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎస్వీఎం హెూటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి అశోక్,రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి దయాల్ సింగ్, ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీనివాస్ పాల్గొని ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడిగా డాక్టర్ కే అశోక్ కుమార్, సెక్రటరీగా డాక్టర్ వి శ్రీనివాస్,ట్రెజరర్ డా. బి సౌజన్య రెడ్డి,ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్‌సి రెడ్డి, డా. ఎంవి ప్రసాద్,జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రమేష్, డా. వి కార్తీక్ రావు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ బి వెంకట్రావు,డా. కే వెంకట్ నాగేందర్ రెడ్డి,డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ పి అశోక్ కుమార్,డాక్టర్ జె మణి రెడ్డి, డాక్టర్ బి వెంకటేశ్వర్లు, మహిళా రిప్రెసెంటివ్స్‌గా డాక్టర్ మాధవి,డాక్టర్ డి ఆశాకుమారి, డాక్టర్ వైశాలి,డాక్టర్ నస్రీన్ ఫాతిమా ఎన్నికకాబడి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు డాక్టర్ కే అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల చేత దేవతలుగా పోల్చబడుతూ అపార గౌరవాన్ని అందుకుంటున్న డాక్టర్లు నేడు తమ వృత్తిలో అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటున్నారని, అనునిత్యం ఒకవైపు ప్రజల ప్రాణాలను రక్షిస్తూ.. మరోవైపు అనేక సమస్యలతో వైద్యులు చితికి పోతున్నారని,అలాంటి వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా ఉంటుందని, వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తూ, మరోవైపు యువ వైద్యులకు ఉత్తమమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ,చిన్న,పెద్ద తేడా లేకుండా వృద్ధులందరి సమస్యలను సమిష్టిగా పరిష్కరించు కుంటూ అభివృద్ధి పథంలో నడిపించేందుకు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని,"మానవసేవే మాధవ సేవ'గా ప్రతి ఒక్కరూ సేవా భావంతో పనిచేయాలని డాక్టర్ కే అశోక్ కుమార్ అన్నారు.



## పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**బిఓఎస్ సిహెచ్ కంపెనీ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం : ఎంఈఓ రాందాస్**

**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) :** వోటర్ ఆర్గనైజేషన్ బిఓఎస్ సిహెచ్ కంపెనీ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ వెంకటేశ్వర తాండ పాఠశాల భవనానికి నూతనంగా రంగులు వేయడం మరియు గొడలపై బొమ్మలు వేయడం జరిగింది.పాఠశాల కు టిఎల్ఎం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మండల విద్యాధికారి రాందాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇలాంటి సేవా కార్యక్రమలు చేయడము చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావీద్, మాజీ ఎంపిటిసి నర్సింగ్ వెంకటేష్, గ్రామస్తులు కృష్ణా విజయ అంజి పాల్గొన్నారు.

## మార్చి 3న హనుమాన్ మండల దీక్ష ప్రారంభం



**తాండూరు మార్చి 1(జనంసాక్షి):** మార్చి 3న హనుమాన్ మండల దీక్ష ప్రారంభమవుతుందని హనుమాన్ దీక్ష సమితి సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష సమితి సభ్యులు మాట్లాడుతూ మార్చి 23న అర్ధమండల దీక్ష ప్రారంభమవుతుందని ఈ దీక్ష ఏప్రిల్ 12న హనుమాన్ జన్మోత్సవం వరకు ఉంటుందని.. దీక్ష విరమణ నల్లమల్ల అడవుల్లో వెలిసిన మద్దిమడుగు లోని పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ఉంటుందని తెలిపారు.. ఆసక్తిగల భక్తులు కింది ఫోన్ 9848922825, 9581818003 నంబర్ల కి సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



## అయ్యప్ప స్వామి దేవాలయానికి భారీ విరాళం

**బషీరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** బషీరాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి హైదరాబాద్ అయ్యప్ప స్వాములు పడి పూజల్లో శివ భక్తులు మొత్తం చేవెళ్ల ఆవుల మనోహర్ ఐదు సంవత్సరాల నుండి 13 లక్షల అరవై వేలు రుపాయలు నగదును అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి,దేవాలయం చైర్మన్ గురు స్వామి సాయిలు గౌడ్ కు విరాళంగా అందజేశారు.భక్తిశ్రద్ధలతో విరాళం అందజేసిన దాతలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పవన్ ఠాగూర్,విశ్వనాథ్ కదం,వడ్డే సాబయ్య,తదితరులు పాల్గొన్నారు.





భారాస నాయకుల ఆధ్వర్యంలో

## ఘనంగా కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**రాజేంద్రనగర్, మార్చి1(జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా భారాస ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టిన రోజును మణికొండ మున్సిపాలిటీ భారాస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మార్చి 1 కే.సి.ఆర్ క్రికెట్ ట్రోఫీ ఫైనల్ ఆట సమయాన పెద్ద మంగళారంలోనిహాట్స్పాట్ క్రికెట్ గ్రౌండ్లో పార్టీ తరపున కేక్ కటింగ్ చేశారు. శాద్నగర్ లో గల రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం వద్ద భారాస మణికొండ కార్యకర్తలు సామూహికంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ , మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఏర్పుల శ్రీకాంత్, ఉపేందర్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, రామ్ సుబ్బరెడ్డి, బుద్దోలు బాబు, రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, సుమనళిని, భాను చందర్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, రేఖ, శ్రీనివాస చారి, బాలాజీ, భాస్కర్ గౌడ్, రమణ మూర్తి, కేశవ రెడ్డి, ప్రవీణ్, బిట్లుగు రాజు, తిరుపతి, హుసన్, శివ తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ భారాస అధ్యక్షుడు ఆధ్వర్యంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు శంషాబాద్ పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున జన్మదిన వేడుకలు డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో వినాయక





ప్రితం రాజు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వీర్లపల్లి నవీన్ కుమార్, కట్టల గౌతమ్, టీఆర్ఎస్ ప్రెసిడెంట్, నరేష్ ముదిరాజ్, కావలి గూడెం గిరిబాబు, శ్రావణ్ కుమార్ సందీప్ రెడ్డి, తనిష్ గౌడ్, చిన్న, కమల్ పాల్గొన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ భారాస అధ్యక్షుడు రావు కోళ్ళ మాలతి నాగరాజు ఆధ్వర్యంలో పట్లలో కార్తిక్ రెడ్డికి గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ ,టి శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ జహంగీర్, బి నరేందర్, సాయిరెడ్డి, మురళి వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్ పాల్గొన్నారు. నార్సింగ్ మున్సిపాలిటీ భారాస అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి యువ నాయకుడు కార్తీక్ రెడ్డికి ఘనంగా సత్కరించి సన్మానించారు.

## ఆహార పదార్థాల తయారీలో శిక్షణ



**హయత్ నగర్, మార్చి 1 జనం సాక్షి :** మన్సూరాబాద్ డివిజన్ లోని వీరన్న గుట్ట తొలి అధ్యక్షుడు, టిఆర్ఎస్ సినియర్ నాయకులు కేకేఎల్ గౌడ్ సహకారంతో సీడ్ ఆర్గనైజేషన్ సంస్థ సెల్ఫ్ డెవలప్మెంట్ పథకం క్రింద మహిళలకు ఛిరు ధాన్యాలతో పలు రకాల స్వీట్స్, వివిధ ఆహార వంటకాలు తయారు చేసే విధానం లో గత 15 రోజులుగా ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం గా పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి కోటయ్య, కోశాధికారి రవి, నాగేంద్ర చారి, బాలరాజు గౌడ్, సీహెచ్ శేఖర్, కడారి వెంకటేష్, కావాలి శ్రీను, పులుసు రవి సీడ్ ప్రతినిధులు ఎస్ బ్రహ్మాచారి, రాజ్య లక్ష్మి, భవాని, రవి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## 139 మంది శానిటరీ జవాన్ల బదిలీ

**హైదరాబాద్ సిటీ, మార్చి 1(జనంసాక్షి):** జీహెచ్ఎంసీ పరిధిలో 139 మంది శానిటరీ జవాన్లను బదిలీ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. 30 సర్కిళ్లకు సంబంధించిన 139 మందిని బదిలీ చేసినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 269 మంది శానిటరీ జవాన్లు పనిచేస్తుండగా అందులో 5 సంవత్సరాలు పైబడి ఒకే సర్కిల్ లో పనిచేస్తున్న 139 మంది శానిటరీ జవాన్లను తమ రిక్వెస్ట్ పై వారికి కావాల్సిన సమీప సర్కిళ్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివి

- తలకొండపల్లి మండల కేంద్రంలో మాదిగ అమరవీరులకు ఘన నివాళి
- రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్



**తలకొండపల్లి మార్చి 1(జనంసాక్షి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణను సాధించడానికి అమరులైన మాదిగ బిడ్డల పోరాటం మరువలేనిదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మౌనం పాటించి,ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ,మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా మాదిగ మృత వీరుల చిత్రపటాలకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.30 సంవత్సరాల సుధీర్ఘా పోరులో మాదిగ అమరవీరుల త్యాగాలను మాదిగ జాతి ఎప్పటికీ మరువదని,పోరాట స్ఫూర్తిని మాదిగ జాతి ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ,సీనియర్ నాయకులు పోతుగంటి కుమార్ మాదిగ, గణేష్, కొప్పు యాదయ్య, నరసింహా, శేఖర్, గోపాల్, శ్రీశైలం, రజనీకాంత్, సురేష్, రాజు, శరత్, సంజీవ, ఉపేందర్, బాలస్వామి మహేష్, ఎమ్మార్పీఎస్ అనుసంధాన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివంగత రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తా

**ప్రభుత్వ విఫ్ మహేందర్ రెడ్డి**



**చేవెళ్ల,మార్చి 01 (జనంసాక్షి) :** దివంగత రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తాము ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం దివంగత నేత రాజేందర్ రెడ్డి 37వ వర్ధంతి సందర్బంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రాహంకు మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు అవినాష్ రెడ్డి లు కలిసి రాజేందర్ రెడ్డి విగ్రహనికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దివంగత రాజేందర్ రెడ్డి ఆశయ సాధనం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. పేదల కోసం నిరంతరం తపించి చిన నేత రాజేందర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన పేరుమీద అనేక సేవాకార్యాక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ బాల్రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, యాదగిరి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారీ అగిరెడ్డి, శ్రీనివాస్, రమేశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ, మాణిక్య రెడ్డి, రవీందర్, గోనే కరుణాకర్ రెడ్డి, కృష్ణ, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# అనుమతిలేకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**చేవెళ్ల, మార్చి 01 (జనంసాక్షి) :** ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాల తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల యాజమన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ శంషాబాద్ విబాగ్ కన్వీనర్ కల్లెం సూర్య ప్రకాశ్ తెలిపారు. ఈ శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతి లేకుండానే శ్రీచైతన్య పాఠశాల యజమాన్యం 9వ,10వ తరగతులను నిర్వహిస్తుదన్నారు. ఇది వరకు చేవెళ్ల ఎంఈవో పురందాస్ పాఠశాలను తనిఖీ చేసి సీజ్ చేసిన యాజమాన్యం మళ్లీ తరగతులు నిర్వహిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి శ్రీచైతన్య పాఠశాల యాజమన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహిపాల్, ప్రదీప్, ప్రేమ్, ఆకాశ్, వెంకటేశ్, ప్రకాశ్, రాజేశ్, ఆశోక్, రోహిత్, నితిష్, నరేశ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



నేషనల్ సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి పొందిన జయశ్రీ ని మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి అభినందించారు. నేషనల్ సైన్స్ ఫెయిర్ సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన వందే భారత్ సైన్స్ ఎగ్జిబిషన్లో సుమారు 150 పాఠశాలలు పాల్గొనగా కుషాయిగూడ శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఏస్ బ్యాచ్ కి చెందిన జయశ్రీ పోస్టర్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కమలానగర్ వెల్ఫేర్ కార్యాలయంలో డాక్టర్ ఏ . ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి అధ్యక్షులు రాఘవ రెడ్డి, కార్యవర్గ సభ్యులతో కలిసి విద్యార్థినిని అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**- (కాప్రా - జనం సాక్షి)**



## సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

**జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఇన్స్పెక్టర్ బుద్ధ జ్యోతి**

**శంషాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** శంషాబాద్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శనివారం ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషాన్ బుద్ధ జ్యోతి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలోని కంప్యూటర్ పరికరాలను, రికార్డులను, పరిశీలించారు.



# దామరిగిద్ద గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చేవెళ్ల, మార్చి 1 (జనంసాక్షి) :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని దామరిగిద్ద గ్రామం మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా తెలిపారు. శనివారం చేవెళ్ల మున్సిపాల్ పరిధిలోని దామరిగిద్ద గ్రామంలో ప్రభుత్వ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు గ్రామస్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు అందిస్తుందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తెచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మాల నర్సింలు, నాయకులు ఆంజయ్య, అనిల్, బోడ రామయ్య, మల్లేష్, శేఖర్, స్వామి, భీం రాజ్, కుమార్, వెంకట్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ప్రతి యువకులు ఉపాధి మార్గాలు పొందాలి

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి**



**మోమిన్ పేట మార్చి 1 (జనంసాక్షి) :** నిరుద్యోగ యువత ఉద్యోగాలకు ఎదురు చూడకుండా ఉపాధి మార్గాలు ఎంచుకొని లబ్ధి పొందాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం వికారాబాద్‌లోని మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ గ్రాండ్ ఫుట్ వేర్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్, వేణుగోపాల్ రెడ్డి, అసిఫ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఉస్మాన్, కాలీద్, రహీం షేక్ ఖలీల్ ఫాజిల్ అఖిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్కతల గ్రామంలో అంగరంగ వైభవంగా

# నాభి షీలా ప్రతిష్టాపన కార్యక్రమం



**మోమిన్ పేట మార్చి 1 (జనం సాక్షి) :** మండలంలోని ఎన్కతల గ్రామంలో అంగరంగ వైభవంగా నాభి శిలా ప్రతిష్టాపన మహోత్సవము ఘనంగా నిర్వహించారు మార్చి 1న శాంతి పాఠం ఆవాహిక దేవత పూజ హెూమం మూల మంత్ర హెూమం సహస్ర లింగార్చన ప్రదోష పూజ ఫల పుష్ప షాయాదివాసం తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మార్చి 2న శాంతి పాఠం అవాహిత దేవత పూజ అది వసంగ హెూమాలు యంత్ర ప్రతిష్ట నాభి శిల ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలి హరణ హెూమం మూల మంత్ర హెూమం సహస్ర లింగార్చన శ్రీ శ్రీ శ్రీ మహానంద సరస్వతి స్వామి వారి కరములచే నాభి షీల యంత్ర ప్రతిష్ట జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు గత మూడు రోజులుగా నిత్యాన్నదానం రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు పురోహితులు గ్రామస్తులు అందరి సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# జస్టిస్ కొండా మాధవ రెడ్డి స్మారక ఉపన్యాసం

**హైదరాబాద్, 1 మార్చి (జనంసాక్షి)** నరేంద్ర దామోదర్ జాదవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు, సావిత్రీబాయి పూలే పూణే విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ ఎకనామిస్ట్‌బీ జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన వార్షిక జస్టిస్ కొండా మాధవరెడ్డి స్మారక ఉపన్యాసం “55 సంవత్సరాల రాజ్యాంగ నిర్మాణం, డాక్టర్ బి.ఆర్ పాత్ర” అనే అంశంపై హైదరాబాద్, దోమల్‌గూడలోని ఏవీ కళాశాలలో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అధ్యక్షత వహించారు. చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## డివిజన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి కార్పొరేటర్



**హయత్ నగర్, మార్చ్ 1 జనం సాక్షి :** హయత్ నగర్ డివిజన్ సాయి కాలనీలో మార్నింగ్ వాక్‌లో భాగంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వారు డంపింగ్ యార్డ్ వద్ద చెత్తను చూసి వెంటనే సంబంధిత శానిటేషన్ సూపర్వైజర్ యాదయ్య ని పిలిచి డంపింగ్ యార్డ్ లవద్ద చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, దుర్వాసనతో దోమలు పెరిగి కాలనీవాసులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. డివిజన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని వారు సంబంధిత సిబ్బందికి తెలిపారు. దోమలు ఎక్కువ ఉన్న కాలనీలను గుర్తించి దోమలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంటమాలజీ సూపెర్వైసోర్ కుమార్ కు తెలిపారు.

## జాతి అభ్యున్నతికి కృషిచేసి అమరులైన వీరులను మారువలేము

**ఎమ్మార్పీఎస్ రాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెలా పరమేష్**

**కీసర , మార్చి 1(జనం సాక్షి):** మాదిగ జాతి అభ్యున్నతికి కృషిచేసి అమరులైన వీరులను మారువలేమని ఎమ్మార్పీఎస్ రాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెలా పరమేష్ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీ ,రాంపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాంపల్లి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో,ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్ ,ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగరావు, మంచాల మహేందర్, మీసాల మల్లేష్ , నీరుడు మధుబాబు,సాయి తేజ ,గౌతమ్ ,విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మార్చి1(జనం సాక్షి) :** ఫాషా కాలనీలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడంతో బాధిత ఉస్మాన్ కుటుంబాన్ని రాజేంద్రనగర్ శాసనసభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ స్థానిక మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ తో కలిసి పరామర్శించి బాధిత కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ లు యాలాల నరేష్, అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు,మాజీ కౌన్సిలర్ లు లక్ష్మి నారాయణ,వసంత్ రావు చౌహాన్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్ షా ఖాన్,నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బాల్ రెడ్డి, లక్ష్మీ శ్రీ పాల్గొన్నారు.

## జాతర భక్తులకు అన్నదానం చేసిన మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్

**చేవెళ్ల మార్చి 1 (జనంసాక్షి)**

జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని కేసారం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జాతర మహోత్సవంలో భాగంగా కేసారం గ్రామం మాజీ సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్ భక్తుల కోసం ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవాన్ని కోణంతో పేదలకు సహాయం చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసన్నగారి మాణిక్ రెడ్డి, బురాన్ నర్సింహులు, సీతారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో డిపిఓ సమావేశం

**బషీరాబాద్, మార్చి 1 (జనం సాక్షి)**

బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో డిపిఓ డాక్టర్ పి.జయసుధ సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ డాక్టర్ పి.జయసుధ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హులను గుర్తించి నివేదిక పంపించాలి,వేసవి కాలం నీటి కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, గృహ నిర్మాణ ఏఈ,ఇన్చార్జ్ ఎంపీఓ జయకర్,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు హాజరయ్యారు.



## విద్యార్థులను ప్రతిభను వెలికి తీసేందుకు ఎంఓసి కార్యక్రమాలు

**కాప్రా మార్చి 1 (జనంసాక్షి) :** విద్యార్థులను ప్రతిభతో పాటు వాళ్ళ మేధాశక్తిని వెలికి తీసేందుకు ఎం ఓ సి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నారాయణ పాఠశాల ఏజీఎం పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈసీఐఎల్ నారాయణ స్కూల్లో ఎంఓసి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం పురుషోత్తం రెడ్డి, రవీంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఈసీఐఎల్ నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ మంజు భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏంఓసి కార్యక్రమం అనగా మాస్టర్ ఓరియెంటెడ్, కాన్సెప్ట్, విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయడానికి వారి వారి తరగతుల స్థాయిని బట్టి నిపుణులు ఇచ్చిన అంశాలను వ్యాఖ్యానించడం ఎంఓసి అని తెలిపారు. ఇలాంటి పోటీ పరీక్షలు ప్రపంచంలో ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఈసీఐఎల్ వనస్థలిపురం, ఫలక్నామ కొంపల్లి బ్రాంచ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**కొడంగల్, మార్చి 1(జనంసాక్షి) :** కొడంగల్ అంబెడ్కర్ చౌరస్తాలో ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్బీ గుల్షన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎస్బి గుల్షన్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్య కర్తలు, నాయకులు ఎస్బీ గుల్షన్ ను పూవుల దండ తో ఘనంగా సన్మానించి కేకు కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా గుల్షన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్తజ్ హుస్సేన్,షేక్ రొమాన్, సయ్యద్ ముస్తఫా, షేక్ అజర్, ఎండి ఆబిద్ సుల్తాన్, సైఫన్ నజీర్ బెగ్, ఎండి శానవాజ్ హుస్సేన్, షేక్ అహ్మద్,ఎండి అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి జన్మదిన వేడుకలు

**మోమిన్ పేట మార్చి 01( జనం సాక్షి) :** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండలజిల్లా కాంగ్రెస్ నాయకుడు వేమారెడ్డి జన్మదిన వేడుకలు మినిస్టర్ క్వార్టర్స్ లోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేమారెడ్డికి శుభాకాంక్షలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో మోమిన్ పెట నాయకులు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పడేలా బాబు సంతోష్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో సహా తదితరులు పాల్గొని వేమారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలి



- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి
- యాచారంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం
- అసైన్డ్ రైతులకు రైతు భరోసాను వర్తింపజేయాలి
- ధరణిలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**యాచారం, మార్చి 1(జనం సాక్షి) :** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం యాచారం మండల కేంద్రంలో రైతు సంఘం అధ్యక్షుడు బలగం శ్రీశైలం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అసైన్డ్ భూమి ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించి వారికి రైతు భరోసా, పట్టా పాస్ పుస్తకాలను ప్రభుత్వం జారీ చేయాలని కోరారు. ధరణి పేరుతో పెండింగ్ లో ఉన్న సమస్యలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఫార్మసిటీ పేరుతో జరిగిన భూకుంభకోణాన్ని రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టి, ఎవరైతే అవినీతికి పాల్పడిన వారిని, వారికి సహకరించిన అధికారులను చట్టపరంగా శిక్షించి డబ్బులను రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూభారతి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరింత ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. త్వరలోనే రైతుల సమస్యలను పరిష్కారానికి రైతు సంఘం పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తావు నాయక్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మండల బాషయ్య, ఏం ఐలయ్య, మండల కమిటీ సభ్యులు బుగ్గ రాములు, మండల సత్తయ్య, దేవరకొండ సత్తయ్య, ఎస్సార్ ఆంజనేయులు, అమీర్పేట సత్యనారాయణ, మొగిలయ్య పాల్గొన్నారు.


## 4న మేడిపల్లి నక్కర్తకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

**ఫార్మసిటీ రైతుల సమస్యలను తెలుసుకునేందుకు పర్యటన**



**యాచారం, (జనం సాక్షి) :** యాచారం మండల పరిధిలోని ఫార్మ సిటీ బాధిత రైతుల సమస్యలను తెలుసుకునేందుకు 4వ తేదీన మేడిపల్లి నక్కర్తలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటించనున్నారని ఆ పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్ వెస్లీ రాకను ఫార్మా రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించకుండా వారిని నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఫార్మా గ్రామాలైన మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ధలకు చెందిన బాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతుల తరపున సిపిఎం నాయకులు జైళ్ళకు వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 4వ తేదీన జాన్ వెస్లీ పర్యటనను దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామాల సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఫార్మసిటీ బాధిత రైతులు పాల్గొని ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో సివిల్ పంచాయతీలు




డయల్ 100 కి కాల్ చేయడంతో పెట్రోలింగ్ పోలీసులు వచ్చి వాళ్ళను ఇంటి వద్ద నుండి వెళ్లగొట్టారన్నారు. బొల్లారం ఎసై మాకు తెలుసు నీ భర్తను మేము చంపేస్తామని బెదిరింపులకు పాల్పడటంతో తనకు ప్రాణ హాని ఉందని 28 న అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చానన్నారు. సుమారు మధ్యాహ్నం ఒకటింటికి వస్తే ఉన్నతాధికారి ఎవరైతే దౌర్జన్యం చేశారో నిందితుడితో మాట్లాడమని తెలుపగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అతను మాట్లాడుతుండగానే రక్షభుటల సాక్షిగా భాదితుడిపై భౌతిక దాడి చేశాడు. ఇది అంతా సీసీ కెమెరాలో రికార్డు అయినా.... ఇదే విషయమై ఉన్నతాధికారి, స్టేషన్ అధికారికి తెలుపగా ఇవన్నీ జరుగుతూనే ఉంటాయని, పట్టించుకోవద్దని నిర్లక్ష్య ధోరణితో అన్నారని తెలిపారు. ఎసై, ఎఎసై కలిసి నిందితుడిని తిడితేనే కొట్టినట్టు తనముందే తప్పుడు పిటీషన్ రాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వెంట వచ్చిన వారిని కూడా సీఐ బెదిరిస్తూ, అవమానించారని బాధ పడ్డారు. నిందితుడితో అయిదుగురితో ఇంటిమీదకు వచ్చారని, తనకు ప్రాణహాని ఉందని ఇచ్చిన కంప్లైంట్, స్టేషన్ ఆవరణలో నిందితుడు తనను కొట్టిన కంప్లైంట్ ఇచ్చినా కూడా ఎక్నాలెడ్జ్మెంట్ కాపీ ఇవ్వలేదన్నారు. మేము బాధతో, ప్రాణ భయంతో పోలీస్ స్టేషన్‌కి వెళ్తే పోలీసులు తనకు న్యాయం చేయకపోగా నిందితుడితో కొట్టించారని, సిఐ, ఎసై, ఏఎసైలు కలిసి నిందితుడు ఎస్సి కులానికి చెందిన వ్యక్తి అని తనతో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఇలా చేస్తే తాము ఎవరికి చెప్పుకోవాలని బాధ పడ్డారు. తనలాగా మరెవరూ బాధ పడకూడదని,పోలీసు స్టేషన్‌లో న్యాయం జరుగుతుందని వచ్చి మోసపోయానని, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సదరు ఆధికారుల మీద సైబరాబాద్ కమిషనర్‌కి, హ్యూమన్ రైట్స్‌కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ప్రతి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

**షాద్ నగర్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని ఆ అదే తీరుతో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు ఇప్పటికే ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలో నాలుగు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా దశల వారీగా నెరవేర్చుతున్నమని, నిర్భయంగా చెప్పిందే చేసేందుకు కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని, చేయాల్సింది ఇంకా చాలా ఉందని, ప్రస్తుతం చేసిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు నెరవేర్చామని, మరో రెండు హామీలు త్వరలోనే నెరవేర్చుతామని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, గృహ జ్యోతి పథకాలు ప్రజలకు అమలు చేశామని వివరించారు. నియోజకవర్గంలో ప్రభుత్వం కల్పించిన పథకాల వల్ల లబ్ది పొందిన వారి జాబితాను రూపొందించి అందరు మండల పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇవ్వాలనే లక్ష్యంతో వారితో సమావేశాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి.**

ఇప్పటి వరకు షాద్ నగర్ నియోజకవర్గంలో ఎస్డిఎఫ్ ద్వారా మంజూరైన నిధులు రూ.9.50 కోట్లు కాగా, మహాత్మా గాంధీ ఎస్ఆర్ఎస్ ద్వారా మంజూరైన నిధులు రూ.8.17 కోట్లు, కొత్తూరు మున్సిపాలిటీకి హెచ్ఎర్డీసీఎల్ ద్వారా రూ.50 కోట్లు, రోబ్ పై జంక్షను మంజూరైన నిధులు రూ.184.00 కోట్లు, డబుల్ బెడ్రూమ్ల బ్యాలెన్స్ పనులకు మంజూరైన నిధులు రూ.2.50 కోట్లు, సీఆర్ఆర్ గ్రాంట్స్ ద్వారా రూ.20 కోట్లు, షాద్నగర్ మున్సి పాలిటీకి రూ.39.72 కోట్లు. కొత్తూరు మున్సిపాలిటీకి రూ.3.35 కోట్లు, కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రూ.150 కోట్లు, ఎంఆర్ఆర్ గ్రాంట్స్ ద్వారా మంజూరైనవి రూ.15.35 కోట్లు, ఎస్టిఎస్ఎఫ్ నిధులు రూ.10 కోట్లు, ఎంజీఎన్ఆర్జీఎస్ నిధులు రూ.1 కోటి, సీఆర్ఆర్ఎస్సీపీ ద్వారా రూ.9.99 కోట్లు, మొత్తం రూ.506.33 కోట్ల



నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇంకా పెండింగ్లో ఉన్న ప్రతిపాదనల్లో షాద్నగర్ మున్సి పాలిటీకి రూ.50 కోట్లు, సీఆర్ఆర్ గ్రాంట్స్ ద్వారా ప్రతిపాదించిన నిధులు రూ.88 కోట్లు, ఆర్అండ్ బీ గెస్ట్ హౌజ్ నిర్మాణం కోసం రూ.9.20 కోట్లు, ఆర్అండ్ సబ్ డివిజన్ భవనం కోసం రూ.3 కోట్లు, ఆర్అండ్ బీ శాఖ ద్వారా మంజూరైన నిధులు రూ.56 కోట్లు, ఇలా ప్రతిపాదించిన నిధులు మొత్తం రూ.206.2 కోట్లు అని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. అదే విధంగా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు సంబం ధించి రూ.20.5 కోట్లు, షాద్ నగర్ జంక్షన్ నుండి అన్నారం చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.50 కోట్లు ఉన్నాయని, అదేవిధంగా జిల్లేడ్ చౌదర్ గూడ, నందిగామ మండల కాంప్లెక్స్ సముదాయం నిర్మాణం కోసం ప్రతిపాదనలు, కొందుర్గు కొత్తూరు మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలల మంజూరికి ప్రతిపాదనలు, అదేవిధంగా కొందుర్గు మినీ స్టేడియం, షాద్ నగర్ పాలిటెక్నిక్ కళాశాల, షాద్ నగర్లో ఐటీఐ కళాశాల, కొత్తూరు మండలం ఇన్ములనర్వ గ్రామంలో బస్టాండ్ నిర్మాణం, పంపించినట్లు తెలిపారు.

**నిష్పక్షపాతంగా పాలిస్తా..**

నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా పాలిస్తానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. గత పది ఏళ్లలో ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టారని, కార్యకర్తలను నాయకులను మీడియా ప్రతినిధులను అన్ని వర్గాలను బాధపెట్టారని, తాను మాత్రం అలా చేయకూడదని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వీరేశం, జంగ నర్సింహ్మా యాదవ్, రాజు, సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు

- **ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలి : ఆర్‌బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

**తాండూరు మార్చి 1(జనంసాక్షి)** : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఆర్ బి ఓ ఎల్ సీఈవో,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డిశు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు.పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుందని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## శక్తి అవార్డులతో మహిళా వ్యాపారులకు సత్కారం

**ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్ఈ), బీ2బీ ఎక్స్‌పో**

హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) : మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలు అందించడమే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యుఈ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్ఈ), బీ2బీ ఎక్స్‌పో 2025 గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో రెండో రోజూ కొనసాగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) చైర్‌పర్సన్) నిర్మలా జగ్గారెడ్డి, గౌరవ అతిథిగా ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుంచు గ్లోరీ స్వరూప హాజరయ్యారు. సీఓడబ్ల్యుఈ జాతీయ అధ్యక్షురాలు లలితా ఆలూరి, సీఓడబ్ల్యుఈ వ్యవస్థాపక డైరెక్టర్ సుమన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సదస్సు సస్టైనబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ, గ్రామీణ ఎంట్రప్రెన్యూర్షిప్, మహిళా పారిశ్రామికవేత్తల కోసం గ్లోబల్ మార్కెట్ అనుసంధానం అనే అంశాలపై దృష్టి సారించింది. ఈ సెషన్లు ప్రాక్టికల్ లెర్నింగ్, మహిళా వ్యాపారులను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే నెట్‌వర్కింగ్ అవకాశాలు అందించాయి. వ్యాపార వృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ప్యానల్ చర్చలు జరిగాయి. 'సర్క్యులర్ ఎకానమీ %-% రిడ్యూస్, రీసైకిల్, రీయూజ్, రీడిజైన్' అనే అంశంపై జరిగిన చర్చను టోష్నివాల్ కేబుల్స్ డైరెక్టర్, క్రాఫ్ట్స్ ఎట్సెటెరా ఆర్గానిక్స్ వ్యవస్థాపకురాలు నిధి టోష్నివాల్ నిర్వహించారు. ఈ ప్యానల్‌లో ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ వ్యవస్థాపకురాలు కరుణా గోపాల్ వర్తకవి, సిడ్బీ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) సీజీఎం డాక్టర్ రవీంద్ర కుమార్ సింగ్, యూఎన్సీసీ (స్పెయిన్) మాజీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఓవైస్ సర్మద్, నవరత్నం ఈకో ప్రొడక్ట్స్ (యూఎస్ఏ) సహ వ్యవస్థాపకురాలు గీతా వంగరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తిక్ రెడ్డి జన్మదినం



**రాజేంద్రనగర్, మార్చి1(జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా భారాస ఇంచార్జ్ యువ నాయకుడు పి. కార్తిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం రాజేంద్ర నగర్ కు కార్తీక్ రెడ్డి నాయకత్వం అత్యవసరమని దశాబ్దాలుగా కార్తిక రెడ్డి నాయకత్వం కోసం రాజేంద్రనగర్ ప్రజలు వేచి చూస్తున్నారని ఈ దఫా ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాము యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, అక్కెం రాఘవేందర్ యాదవ్ గుమ్మడి కుమార్, మైసి రెడ్డి, రాజు, రాజు జగదీష్, వి. రాజు, అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్ అశోక్ కుమార్, సందీప్, మహేష్, కిషోర్, అనిల్ కార్తీక్, పాల్గొన్నారు.

**జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు**



**శంషాబాద్ :** మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ యువ నాయకులు కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యాలయంలో సందడి చేశారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాల కోసం ప్రజల తరఫున పోరాడుతానన్నారు. రైతు రుణమాఫీ ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేంత వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై పోరాడుతుంది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులను ప్రజల వద్దకు అస్త్రంగా వదిలిన పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేస్తానన్నారు. భవిష్యత్తులోనూ బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థ ఎన్నికల అయిన ఉప ఎన్నికకైనా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సమస్యల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎక్కువ సీట్లు సాధించి, ఉప ఎన్నికను సైతం విజయ దుందుభి మోగించాలన్నారు, రాబోయే పుట్టినరోజు వేడుకను మరింత సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రావు,కొన్నెమొల్ల శ్రీనివాస్, శంకర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్, మన్సూర్, జావేద్, రాము, శ్రీనివాస్, సుధాకర్, అవినాష్, మురళి, సంజయ్, పటేల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

**ప్రగతి స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

తాండూరు మార్చి 1(జనంసాక్షి)విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు రాజీవ్ కాలనీ లో ప్రగతి స్కూల్ ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ప్రగతి స్కూల్ యాజమాన్యానికి సూచించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ సార్ అబ్దుల్ రావూఫ్ పట్లోళ్ల నర్సింలు మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ కందనెల్లి కిరణ్ మరియు స్థానిక నాయకులు ఇనాయత్ పాషా వాజిద్ సోయబ్ అమీనా బేగం మరియు ప్రగతి స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.



## సీఎం ప్రత్యేక అభినందనలు

తన జన్మదినం సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి తన భర్తతో కలిసి జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను సీఎం రేవంత్ రెడ్డి అభినందించి ఆశీస్సులు అందజేశారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు ప్రశంసించారు. మహిళల అభివృద్ధి కోసం, వారిలో చైతన్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు సీఎం అభినందించారు. శ్రీలత శోభన్‌రెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# నిరాడంబరం..

# డిప్యూటీ మేయర్ జన్మదినం



## జీహెచ్ఎంసీ కార్మికులు, సిబ్బంది మధ్య బర్త్ డే వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- శానిటేషన్ కార్మికులు దుస్తులు పంపిణీ చేసిన శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు
- పలువురు అధికారులు, నాయకులు, స్థానికుల నుంచి వెల్లువెత్తిన విషెస్





**హైదరాబాద్, మార్చి 01 (జనంసాక్షి) :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా హౌస్ కీపింగ్ సిబ్బంది, మెయింటెనెన్స్ సిబ్బంది, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కేక్ కట్ చేసి, పుట్టినరోజు వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. తమకు సహకారం అందిస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వారు చేస్తున్న కృషిని ప్రశంసించారు. జిహెచ్ఎంసి కుటుంబ సభ్యులందరూ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వకారణమని శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. అనంతరం శానిటేషన్ కార్మికులకు డిప్యూటీ మేయర్ దంపతులు దుస్తులు పంపిణీ చేశారు. పలువురు అధికారులు కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



### స్థానికుల నుంచి వెల్లువెత్తిన అభిమానం

డిప్యూటీ మేయర్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో తార్నాక డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గ, అలాగే హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు హాజరై ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తన పుట్టినరోజు వేడుకలను ప్రత్యేకంగా చేసిన అభిమాను లు, నాయకులు అందించిన ప్రేమ ఆప్యాయతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గజమాలతో సన్మానించి, భారీ కేకులు ఏర్పాటు చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరితో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.













